# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

బుధవారం । 3 । జూన్ । 2026 పేజీలు: 15




# తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

- తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించిన ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి.....
- హాజరైన ఎంపి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ....
- నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి....





4

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రత్యేక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం అమరవీరుల స్మారక చిహ్నం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, పోలీసు అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి. చిన్నారెడ్డి ఉదయం 08 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా రాణిస్తుంది



- ఘనంగా 13వ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....
- విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు....
- అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ....
- రాష్ట్ర ప్రణాళికల సంఘం అధ్యక్షుడు జి. చిన్నారెడ్డి..
- హాజరైన ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ లు....

2

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులకు, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వెల్లడి

2



# నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా రాణిస్తుంది

**- ఘనంగా 13వ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....**
**- విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు....**
**- అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ....**
**- రాష్ట్ర ప్రణాళికల సంఘం అధ్యక్షుడు జి. చిన్నారెడ్డి..**
**- హాజరైన ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ లు....**










ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 13వ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ,ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన తదితర రంగాల్లో విశేష పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఈ నెల 5వ. తేదీన ముఖ్యమంత్రి జిల్లాను సందర్శించి ప్రాజెక్టుల పురోగతిని స్వయంగా సమీక్షించనున్నట్లు వెల్లడించారు. వేడుకల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ జానపద కళారూపాలు, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు సభికుల ప్రశంసలు అందుకున్నాయి.

తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ సాంప్రదాయ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇతర పాఠశాలల విద్యార్థులు తెలంగాణ ఉద్యమ గాథలు, జానపద అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల ప్రదర్శన స్టాళ్లు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులకు, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వెల్లడి....**






ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో):ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ ,నారాయణపేట, గద్వాల చేపట్టిన కీలక సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు రానున్న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావులు ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్లోని బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ నుంచి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సవివరంగా మంత్రులు అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ......, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సాగునీటి రంగ అభివృద్ధి ద్వారా వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నిర్మితమవుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు వరంగా మార్పు చెందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 4, 5 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టులను సందర్శించి వాటి పురోగతిని పరిశీలించనున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రాజెక్టుల ప్రాధాన్యత, వాటి ద్వారా సాగులోకి వచ్చిన కొత్త ఆయకట్టు, రైతులకు కలిగిన ప్రయోజనాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను సమగ్రంగా ముఖ్యమంత్రికి అధికారులకు సూచించారు. పర్యటనలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, రవాణా, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు చర్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి పర్యటన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, జిల్లాల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రాజెక్టుల సందర్శన పనుల పురోగతి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ మంత్రులకు ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వివరిస్తూ,. నాగర్ కర్నూలు జిల్లాలో కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని సోమశిల ప్రాంతంలో వీవీఐపీల రాత్రి బస తోపాటు పాలమూరు రంగారెడ్డి నార్లాపూర్ ప్రాజెక్టు సందర్శన, కుమ్మెర, వట్టెం రిజర్వాయర్ల సందర్శనకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ముఖ్యమంత్రి సందర్శించే అన్ని ప్రాంతాలను జిల్లా ఎస్పీతో కలిసి తను స్వయంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీతో కలిసి తాను స్వయంగా పర్యటిస్తూ ముఖ్యమంత్రి సందర్శించనున్న అన్ని ప్రాంతాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్ల కోసం జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఏర్పాట్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు సమావేశాలు నిర్వహిస్తూ, అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ మంత్రులకు వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, ముఖ్యమంత్రి భద్రత అధికారులు శ్రీధర్, ప్రకాష్, పాలమూరు రంగారెడ్డి ఎస్సీ పార్థసారథి, ఇరిగేషన్ అధికారులు మురళి, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణకు పోలీసు శాఖ..
## మీడియా సమన్వయంతో ముందుకు సాగాలి





**-ఒక వార్త వందల మందిని సైబర్ మోసాల నుంచి కాపాడగలదు.**
**-సైబర్ నేరాల నివారణలో మీడియా భాగస్వామ్యం కీలకం.**
**-జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి.**

వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) సైబర్ నేరాల నివారణకు పోలీసు శాఖ.. మీడియా సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు రోజురోజుకు వివిధ రూపాల్లో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్ లైన్ మోసాలు, ఫేక్ లింకులు, నకిలీ ఉద్యోగాలు, కస్టమర్ కేర్ పేరుతో మభ్య పెట్టడం వంటి ఘటనలు అధికమవుతున్నాయని వీటి బారిన పడినవారు వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు, పాస్ వర్డ్స్ వంటివి ఎవరికి తెలపవద్దని సూచించారు. మోసగాళ్ల చేతుల్లో నగదు వారి ఖాతాలకు వెళితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తూ బ్యాంకుల సహకారంతో వారి ఖాతాలను హోల్ లో ఉంచి చట్టపరమైన ప్రక్రియ ద్వారా బాధితులకు తిరిగి నగదు అందించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తత తో పాటు మీడియా ప్రతినిధుల పాత్ర కూడా ఎంతో కీలకమని చెప్పారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ బాధితులకు అందుబాటులో ఉన్న సేవలను ప్రజలకు చేరవేయడంలో మీడియా సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. సమాజాన్ని సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసు శాఖ, మీడియా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ మేరకు సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రత, ఆన్ లైన్ మోసాల గుర్తింపు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆమె మీడియా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి (అడ్మిన్) రాజేష్ మీనా, డిఎస్పి గిరిబాబు, సీఐ సుగంధరత్నం, రూరల్ ఎస్ఐ రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిరసనగండ్లలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో**

చారకొండ,జూన్02(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చారకొండ మండలం సిరసనగండ్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి అధ్యక్షుడు పసుల పాపయ్య తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండా ను ఎగురవేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామెళ్ళ రామస్వామి,ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పసుల శ్రీను,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలతో కళకళలాడిన రేవల్లి మండలం

**ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ - రాష్ట్ర ప్రగతికి కృషి చేయాలని పిలుపు**



రేవల్లి, జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేవల్లి మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు పండుగ వాతావరణాన్ని తలపించగా, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి.

మండల కేంద్రంలోని ఎంఆర్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, పశువైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మహిళా సమాఖ్య కార్యాలయంతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, విద్యాసంస్థల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజల ఆకాంక్షల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పాటుతో సాధించిన ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు పరస్పరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



మండల వ్యాప్తంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు రేవల్లి మండలంలో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

# శభాష్ పోలీస్.!

**-వృద్ధురాలిపై లైంగిక దాడి.. చోరీ కేసును గంటల్లోనే చేదించిన వనపర్తి పోలీసులు.**
**-నిందితుడి అరెస్ట్, బంగారం, నగదు, మొబైళ్ళు, ద్విచక్ర వాహనం స్వాధీనం.**
**సత్వరమే కేసును చేదించిన పోలీసులకు రివార్డులు.**
**-జిల్లా ఎస్పీ సునీత రెడ్డి.**



వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) హత్యలు, అత్యాచారాలు, నేరాలు, దోపిడీలు వంటివి గంటల వ్యవధిలోనే చేదించడంలో వనపర్తి పోలీసులు ముందుంటూ ప్రజల చేత శభాష్ పోలీస్ అనిపించుకుంటున్నారు. మే 30 న, 55 ఏళ్ల వృద్ధురాలికి ఓ యువకుడు మాయ మాటలు చెప్పి మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని వనపర్తి శివారులో గల శ్రీ మేధా టౌన్షిప్ సమీపంలో లైంగిక దాడి చేసి ఆమెపై ఉన్న బంగారు ఆభరణాలు నగదు దొంగిలించిన యువకుడిని 24 గంటల్లోపే అదుపులోకి తీసుకొని చట్టం ముందు ఉంచామని జిల్లా ఎస్పీ సునీతారెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన నిందితుడు కురువ నవీన్ (24) జిల్లా పరిసర గ్రామానికి చెందిన వృద్ధురాలికి చెందిన 7 గ్రాముల మంగళసూత్రం, చెవి కమ్మలు, 5వేల నగదుతో పాటు అతనితో ఉన్న ఒక కత్తి, ఒక మోటార్ బైక్, నిందితుడి సెల్ ఫోన్ తో పాటు 14 మొబైల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. వృద్ధురాలిపై లైంగిక దాడి జరిగినట్లు రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు వచ్చిన వెంటనే డిఎస్పి గిరిబాబు నేతృత్వంలో సీఐ రత్నం, పట్టణ ఎస్ ఐ హరిప్రసాద్, రూరల్ ఎస్ఐ హృషికేస్, సిబ్బంది నవీన్ గౌడ్ ఆంజనేయులు రఫీ అభిషేక్ యుగంధర్గౌడ్ లు కేసును చేదించడంతో వారిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల గౌరవం భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలపై జరిగే నేరాలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకొని వేగంగా దర్యాప్తు చేసి నిందితులను శిక్షించే దిశగా పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా, డిఎస్పి గిరిబాబు, సీఐ సుగంధరత్నం, రూరల్ ఎస్ఐ రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం



**- తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించిన ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి.....**

**- హాజరైన ఎంపి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ....**

**- నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి....**

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రత్యేక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం అమరవీరుల స్మారక చిహ్నం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, పోలీసు అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి. చిన్నారెడ్డి ఉదయం 08 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ఏర్పాటు ముందు ఉన్న పరిస్థితులు, రాష్ట్ర అవతరణ అనంతరం విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సాధించిన పురోగతిని సంపూర్ణంగా ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణతో అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతమైందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్న రెడ్డి తెలిపారు.

**సోదరసోదరీ మణులారా... !**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజానీకానికి నా హృదయపూర్వకంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమర వీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ అవతరించి నేటికి 12 వసంతాలు పూర్తి చేసుకొని మనం కలలుగంటున్న బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా బలమైన అడుగులు వేయగలిగాం అన్నారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉండే విధంగా మనం ప్రవేశ పెట్టిన ప్రణాళికలు సత్ఫలితాలనిస్తూ, నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న విజయాలు తెలంగాణ బిడ్డలుగా మనందరికీ గర్వకారణమన్నరు.



అనతికాలంలోనే రాష్ట్రం అద్భుత విజయాలను సాధించిందని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అద్భుతమైన ప్రశంసలు అందుతున్నాయి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రం అమలు చేయని ఎన్నో కార్యక్రమాలకు నాంది పలకడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శప్రాయంగా నిలుస్తున్నదన్నారు. అనేక రంగాలలో జాతీయస్థాయిలో మన రాష్ట్రం సాధించిన అవార్డులు సమర్థవంతంగా సాగుతున్న పరిపాలనకు గీటురాళ్లు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. నేటి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించింది తెలిపారు. 2023 డిసెంబర్ 28 నుంచి సరికొత్తగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నది చెప్పుకొచ్చారు. ప్రభుత్వ అధికారులను రాష్ట్రంలోని ప్రతి పల్లెకు, ప్రతి బస్తీకి పంపించి గ్రామ సభలు నిర్వహించిన ఘనత మన ప్రభుత్వం దన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్యక్రమాలలో మన జిల్లా సాధించిన ప్రగతిని ఒక్కొక్కటిగా మీ ముందు ఉంచుతున్నానని ఈ వేదిక సందర్భంగా తెలిపారు.

**....మహాలక్ష్మి పథకం.....**

రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలలో భాగంగా ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని పూర్తిగా అమలు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబడిందని పేర్కొన్నారు. మన జిల్లాలో ఇప్పటికే దాదాపు 9 కోట్ల 60 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగంగా వినియోగించుకుంటున్నరని తెలిపారు. ప్రయాణ ఛార్జీల భారం తగ్గిపోవటంతో దాదాపు రూ.448 కోట్ల 51 లక్షల వరకు మహిళలు ఆదా చేసుకున్నట్లయిందన్నారు.

...మహాలక్ష్మి పథకం... లో భాగంగా రూ.500 కు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకం ద్వారా 1 లక్ష 18 వేల వినియోగదారులు రూ.16 కోట్ల 95 లక్షల సబ్సిడీ ద్వారా లబ్ది పొందుతున్నరన్నారు.

**....గృహ జ్యోతి పథకం...**

అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే 1 లక్ష 14 వేల 614 గృహ వినియోగదారులందరికి జీరో బిల్లులు జారి చేయడమైనది తెలిపారు.

**....పౌరసరఫాల శాఖ....**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ద్వారా ఏప్రిల్ నెల 2025 సంవత్సరం నుండి రేషన్ కార్డు దారులందరికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2,76,590 రేషన్ కార్డులకు గాను 8,91,032 కుటుంబ సభ్యులకు ప్రతి నెలకి 5664.599 టన్నుల సన్న రకం బియ్యంను 552 రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయుట జరుగుచున్నదని వివరించారు.

కులగణన, మీసేవ ద్వారా వచ్చిన 41,102 కొత్త దరఖాస్తులను గ్రామ సభలో ఆమోదించుకొని 40,074 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయటం జరిగిందన్నారు. మిగిలిన 1,028 కొత్త దరఖాస్తులు పరిశీలనలో కలవు, 1 లక్ష 3 వేల 243 కుటుంబ సభ్యులను పాత కార్డులలో అదనంగా చేర్చడం జరిగింది పేర్కొన్నారు.

**.....రాజీవ్ ఆరోగ్య శ్రీ .....**

ప్రభుత్వా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆరోగ్య సేవలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిందన్నారు. మన జిల్లాలో డిసెంబర్ 9వ. తేది నుంచి ఇప్పటి వరకు 39 వేల 533 మంది ఆరోగ్య శ్రీ క్రింద వైద్య సేవలకు గాను ప్రభుత్వం దాదాపు 103 కోట్ల 79 లక్షల రూపాయలను ఖర్చు చేసింది పేర్కొన్నారు.

.....రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం... రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద డయాలసిస్ రోగులకు ఉచితంగా చికిత్స పూర్తి అందించబడుతుందన్నారు.

**....ఇందిరమ్మ ఇండ్లు పథకం...**

ఈ పథకం క్రింద జిల్లాలో ప్రజాపాలన ద్వారా మొత్తం 2 లక్షల 707 దరఖాస్తులను స్వీకరించి ఇందిరమ్మ పోర్టల్ నందు నమోదు చేయడమైనదన్నారు. మొదటి విడతలో 10,639 ఇండ్లు మంజూరు కాగా 8,402 ఇండ్లకు మార్కింగ్ చేయడమైనది తెలిపారు. ఇందులో 2,100 ఇండ్లు బేస్ మెంట్ స్థాయిలో ఉన్నవి, 1,029 ఇండ్ల పైకప్పు స్థాయిలో ఉండగా, 2763 ఇండ్ల పైకప్పు పూర్తయిందని, అదేవిధంగా 1,122 ఇండ్లు మొత్తంగా పూర్తయిందని తెలిపారు. ఇప్పటి వరకు 160 కోట్ల నిధులు లబ్ధిదారులకు జారి అయినవన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు రెండవ విడత ప్రతి నియోజక వర్గానికి 2 వేల క్రొత్త ఇండ్లు మంజూరు అయినవని చెప్పకొచ్చారు. వీటికి లబ్దిదారుల ఎంపిక చేసి త్వరలో మంజూరి పత్రాలు జారి చేయడం జరుగుతుందని వివరించారు.

**....భూ భారతి....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణ కోసం భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ధరణి స్థానంలో క్రొత్త అర్ ఓ అర్ చట్టం భూ భారతి పోర్టల్, 2025 ను ముఖ్య మంత్రి తేది 14 ఏప్రిల్ 2025 నాడు ప్రారంభించారన్నారు.

....ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక.....

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు జరుగు కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు వివిధ శాఖల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదని పేర్కొన్నారు.

**.....ఇందిర సౌర గిరి జల వికాసం.....**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిర సౌర గిరి జల వికాసం ప్రత్యేక పథకం ద్వారా గిరిజన రైతులకు ఆటవీ హక్కుల చట్టం క్రింద భూమి యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ సమగ్ర భూమి అభివృద్ధి పనులతో పాటు సౌర విద్యుత్ తో కూడిన సాగునీటి సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు.

ఇందులో భాగంగా మన జిల్లాలో 2 వేల 918 మంది గిరిజన రైతులకు 7 వేల 168 ఎకరాలకు అటవీ హక్కుల చట్టం క్రింద భూమి యాజమాన్యపు హక్కులు కల్పించడం జరిగినదన్నారు.

మన జిల్లాను అభివృద్ధి పథములో ఉంచడానికిగాను పని చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, దశ దిశ నిర్దేశిస్తున్న జిల్లా ఇంచార్జ్ మంత్రులకు, జిల్లా మంత్రులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారము అందిస్తున్న సమస్త ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, ఎంతో శ్రమించి అన్ని కార్యక్రమాలను జయప్రదం చేస్తున్న జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులకు వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలలో అవగాహన కలిగిస్తూ జిల్లా అభివృద్ధికి పాటు పడుతున్న పత్రికా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు, జిల్లా ప్రజానీకానికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాని ఈ వేదిక ద్వారా రాష్ట్ర తెలంగాణ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చెన్నారెడ్డి తెలిపారు.







# నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా రాణిస్తుంది

**- ఘనంగా 13వ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....**
**- విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు....**
**- అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ....**
**- రాష్ట్ర ప్రణాళికల సంఘం అధ్యక్షుడు జి. చిన్నారెడ్డి..**
**- హాజరైన ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ లు....**







ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 13వ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ,ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన తదితర రంగాల్లో విశేష పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఈ నెల 5వ. తేదీన ముఖ్యమంత్రి జిల్లాను సందర్శించి ప్రాజెక్టుల పురోగతిని స్వయంగా సమీక్షించనున్నట్లు వెల్లడించారు. వేడుకల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ జానపద కళారూపాలు, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు సభికుల ప్రశంసలు అందుకున్నాయి.

తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ సాంప్రదాయ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇతర పాఠశాలల విద్యార్థులు



తెలంగాణ ఉద్యమ గాథలు, జానపద అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల ప్రదర్శన స్టాళ్లు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

---

# గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్.....**



ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జూన్ 4, 6, 8, 10 వ. తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ, పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా గ్రామసభల నిర్వహణపై మంగళవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల నిర్వహణతోపాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 4, 6, 8, 10వ. తేదీలలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల్లో అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సన్నద్ధత, విస్తృత స్థాయి మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణతో పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.....జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామసభలు, మున్సిపాలిటీల వారీగా వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే గ్రామ సభలను కూడా నిర్వహించాలన్నారు. మండలాల వారీగా అనుకూలమైన తేదీలను చూసుకొని ఆ నాలుగు తేదీలలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిగేలా చూడాలని డిపిఓ, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. సభల నిర్వహణకు నిర్ణీత షెడ్యూల్ తయారు చేసి, తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలను నోడల్ అధికారులుగా నియమించి నిర్దేశిత తేదీలలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ గ్రామ సభల్లో బాల్య వివాహాల నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. వీటితో పాటుగా రైతాంగం పంట మార్పిడి దిశగా అడుగులు వేసేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. వరి పంటకు ఆసక్తి చూపినట్లయితే సన్న రకం వరి పంటను వేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పైన ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల ప్రాధాన్యత, మొక్కల పెంపకంపై చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. గ్రామ సభల్లోనూ రైతులకు ఆయిల్ ఫామ్, హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా, తదితర అంశాలపై పిపిటి ద్వారా తెలియజేయాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనూ కరెంటు షాక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాల గురించి ఈ సభల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవ సహాయం, అదనపు కలెక్టర్ రెవెన్యూ అమరేందర్, , డిపిఓ శ్రీరాములు, ఇరిగేషన్ అధికారి మురళి, ఇతర అధికారులు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ వేడుకలు

**అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

కల్వకుర్తి జూన్02(మనం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,జాతీయ పతాకాని ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ఎంపీ జనార్దన్ రెడ్డి, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఇబ్రహీం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ షేక్ మహమూద్,ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి. రాములును పరామర్శించిన మాజీ ఎంపీ

**త్వరగా కోలుకుని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్ష**




వనపర్తి, జూన్ 2 (మనం న్యూస్) : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వనపర్తి జిల్లా సీనియర్ రాజకీయ నాయకుడు బి. రాములు ను

మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్లోని కిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా రాములు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆయనకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ప్రమాదం అనంతరం రాములు ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతోందని తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన తో కొంతసేపు మాట్లాడిన రావుల చంద్రశేఖర్ రెడ్డి ధైర్యంగా ఉండాలని సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై సేవలు అందిస్తున్న రాములు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను కూడా పరామర్శించిన ఆయన, ఆందోళన చెందవద్దని, త్వరగా కోలుకుంటారని ధైర్యం చెప్పారు.

# సమానత్వమే ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ సంపదను ప్రజలందరికీ పంచడమే ధ్యేయం**
**చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**







వనపర్తి, జూన్ 2 (మనం న్యూస్ ): రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా ప్రతి కుటుంబానికి చేరవేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని చీఫ్ విప్, తెలంగాణ శాసనమండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వనపర్తి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

వేడుకలకు హాజరైన పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘన స్వాగతం పలికారు. పోలీసు శాఖ అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన ఆయన అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికను ప్రజలకు వివరించారు.

### 99 రోజుల ప్రగతి ప్రణాళికతో ప్రజలలోకి ప్రభుత్వం

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, రైతు సంక్షేమం, నో డ్రగ్స్ ప్రచారం, విద్య, ఉపాధి అవకాశాలు, మహిళా-శిశు సంక్షేమం తదితర అంశాలపై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

₹మహిళలకు మహాలక్ష్మి వరం₹

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3.48 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని, ఇందుకోసం ప్రభుత్వం రూ.146.24 కోట్లు భరించిందన్నారు.

మహిళా సంఘాల ద్వారా 12 ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు సుమారు రూ.69 వేల ఆదాయం వస్తోందన్నారు.

### రూ.500లకే గ్యాస్.. పేదలకు ఊరట

మహాలక్ష్మి పథకం కింద రూ.500కే వంటగ్యాస్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 85 వేల కుటుంబాలకు 3.71 లక్షల గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని, ఇందుకు రూ.11.05 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

మహిళా సంఘాలకు సోలార్, పెట్రోల్ బంకులు

మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కుసుమ్ ప్రాజెక్టు ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లకు రూ.60 లక్షలు మంజూరు చేశామని, కొత్తకోట మండలం మిరాస్పల్లిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో బీపీసీఎల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కింద జిల్లాలో 1.27 లక్షల మంది మహిళా సంఘ సభ్యులకు చీరలు అందజేసినట్లు తెలిపారు.

### ఆరోగ్యశ్రీతో పేదలకు అండ

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 10,536 మంది రూ.32.14 కోట్ల విలువైన వైద్య సేవలు పొందినట్లు వెల్లడించారు.

### ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు సొంతింటి కల

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో 5,970 ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో 86 శాతం గృహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే 1,063 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. ఇందుకోసం రూ.125.19 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

### రైతు భరోసాతో రూ.140 కోట్ల జమ

రైతు భరోసా పథకం కింద జిల్లాలో 1.83 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.140.41 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రైతు భీమా కింద మరణించిన 378 మంది రైతుల కుటుంబాలకు రూ.18.90 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.

సన్నరకం వరి కొనుగోలుపై క్వింటాలుకు రూ.500 బోనస్తో 57,954 మంది రైతుల ఖాతాల్లో రూ.124.83 కోట్లు జమ చేశామని వెల్లడించారు.

### రైతు రుణమాఫీతో చరిత్ర

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. జిల్లాలో 61,687 మంది రైతులకు చెందిన రూ.491.14 కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు తెలిపారు.

### విద్యా రంగంలో భారీ మార్పులు

జిల్లాలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయ్యిందని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్, పాలనా భవనాల నిర్మాణానికి రూ.13.50 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కళాశాలలకు కొత్త భవనాల కోసం రూ.47.50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

### వైద్య రంగంలో ఆధునిక సదుపాయాలు

వనపర్తి జిల్లా ఆసుపత్రి నిర్మాణానికి రూ.203.95 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పెబ్బేరు, ఆత్మకూర్లలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2.50 కోట్లతో సీటీ స్కాన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### శాంతిభద్రతల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ

జిల్లాలో 1,785 సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోందని, షీ టీమ్స్, భరోసా కేంద్రాల ద్వారా మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగం పనిచేస్తోందన్నారు.

చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు

వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన పాఠశాలలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





# పులిజాలలో గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశం

**- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): అచ్చంపేట మండలం పులిజాల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.

స్థానిక సర్పంచ్ ఇమ్మడి వెంకటయ్య, ఉపసర్పంచ్ రమేష్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ వీరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించారు.



ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన మహోన్నతుడు ప్రొఫెసర్ జయశంకర్

**-కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి, ప్రజాభీష్ట వ్యతిరేక విధానాలు జయశంకర్ అసహ్యించుకున్నారు.**
**-శూన్యంలో సునామీ సృష్టించిన మహా నాయకుడు కేసీఆర్.**
**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**



వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నతుడు ప్రొఫెసర్ జయశంకర్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో గల తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ తన 16 ఏటనే తెలంగాణ ప్రాధాన్యత వివరిస్తూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మకద్రోహిగా మొదటినుండి అసహ్యించుకునే వారన్నారు. కెసిఆర్ తన శ్వాస ధ్యాస తెలంగాణ రాష్ట్ర సాధనగా ఉద్యమం 14 ఏళ్లు అహింసా రహితంగా చేపట్టి రాష్ట్రాన్ని సాధించి ప్రజలలో నెలకొన్న నిరాశ నిస్పృహలు దూరం చేశాడని తెలిపారు.





## రాష్ట్రస్థాయి ఆరట్స్ అండ్ క్రాఫట్స్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన రిక్కి తేజ

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో):: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 16న. నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆరట్స్ అండ్ క్రాఫట్స్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం తుమ్మలపల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాల (యూపీఎస్) విద్యార్థి రిక్కి తేజ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పాల్గొన్న విద్యార్థుల మధ్య జరిగిన ఈ పోటీలలో తన సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యం, వినూత్న ఆలోచనలతో రూపొందించిన కళాఖండం ద్వారా రిక్కి తేజ న్యాయనిర్ణేతల ప్రశంసలను అందుకొని అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ విజయం ద్వారా తుమ్మలపల్లి పాఠశాలకు, వంగూరు మండలానికి, నాగర్ కర్నూల్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, రిక్కి తేజను ప్రశంసా పత్రం, మొమెంటోతో సత్కరించి అభినందించారు. విద్యార్థి సాధించిన విజయాన్ని కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

రిక్కి తేజ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, పాఠశాల అందించిన మార్గదర్శకత ఈ విజయానికి ప్రధాన కారణాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, గ్రామ పెద్దలు రిక్కి తేజను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సరైన అవకాశాలు కల్పిస్తే రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లాకు కీర్తి తెచ్చిన రిక్కి తేజ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలోనూ తన ప్రతిభను చాటాలని అభినందిస్తూ డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షిస్తున్నారు.



## ప్రమాద బాధితురాలికి ఎమ్మెల్యే సతీమణి పరామర్శ

వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) వనపర్తి మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ సతీమణి మాజీ కౌన్సిలర్ జయసుధ ఇటీవల కేరళ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదానికి గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటోంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘ రెడ్డి సతీమణి శారదా రెడ్డి మంగళవారం నాగవరం లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మంచి పోషకాహారం తీసుకొని త్వరగా కోలుకొని ప్రజాజీవితంలో అడుగు పెట్టాలని ఆమె ఆకాంక్షించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనే పరమావధిగా పనిచేస్తాం

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**
**-వనపర్తి శివారులో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ.**

వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనే పరమావధిగా పనిచేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి శివారులో గల మెడికల్ కళాశాలకు వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన జయశంకర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన ఎందరో యువకుల కుటుంబాలను సైతం గుర్తుంచుకొని వారికి చేదోడు వాదోడుగా నిలబడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. జయశంకర్ ఆలోచనలు ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని ఆయన కలలుగన్న స్వప్నాలను సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. గత పాలకులు తెలంగాణ విప్లవగలం గద్దర్ ను ఎన్నో రకాలుగా అవమానపరిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన కూతురు వెన్నెలకు సముచిత స్థానాన్ని కట్టబెట్టి గౌరవించిందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్, మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కదిరె రాములు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఉద్యమ నేత యోగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న శ్రీ ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాల

అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని కొండనాగుల గ్రామంలో ఉన్న శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్ర, రాష్ట్ర అభివృద్ధి, యువత పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరంగి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్య, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, సమాజ పురోగతికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## నిరుపేదల ఆరోగ్యం ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి... అనారోగ్య బాధితుడి మెరుగైన వైద్యానికి ఎల్ఓసి అందజేత...**



కల్వకుర్తి జూన్02(మనం న్యూస్): నిరుపేద అనారోగ్య బాధితుల మెరుగైన వైద్యం కోసం ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ఖలీల్ పాషా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.అతని మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం సహాయ నిధి ద్వారా 3,50,000/- వేల రూపాయలను మంజూరు చేయించి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని క్యాంప్ బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అనారోగ్య బాధితుని కుటుంబసభ్యులతో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా సీనియర్ నాయకుడు మహమ్మద్ నిజాముద్దీన్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, మార్చాల గ్రామ అధ్యక్షుడు డు శేఖరెడ్డి,మాజీ జడ్పీటీసీ హరిదాస్,నాయకులు తలసాని వెంకట చల్మారెడ్డి, భారతి,సుధాకర్ రెడ్డి, దస్తగీర్,దున్న భాస్కర్, జంగయ్య గౌడ్,కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- నాగర్‌కర్నూల్ కలెక్టరేట్లో జాతీయ పతాకావిష్కరణ...**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్...**



ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 13వ. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ తల్లి చిత్రపటానికి, బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్ర అవతరణ ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు చేసిన ఉద్యమాలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు, మహిళా సాధికారత, యువత ఉపాధి వంటి రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు.

జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల విశేష పురోగతి సాధించామని



తెలిపారు. రైతులకు అవసరమైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమన్నారు.

అధికారులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. సాగునీటి రంగం, విద్యుత్ సరఫరా, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో జిల్లా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ్, సహాయం, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర కిట్ల పంపిణీ

**-సర్పంచ్ ముంత రామచంద్రయ్య యాదవ్**

కొత్తకోట, జూన్ 2 (మనం న్యూస్): ఉమ్మడి రాష్ట్రం నుండి సాధించుకున్న స్వరాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా.. మండల పరిధిలోని కనిమెట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి .

ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ జెండా పతాకావిష్కరణ కార్యక్రమాన్ని చేసిన సర్పంచ్ రామచంద్ర యాదవ్. తర్వాత తెలంగాణ రాష్ట్ర గేయంతో మొదలుపెట్టి.. తెలంగాణ అమరులను స్మరించుకున్నారు. తదనంతరం గ్రామ పారిశుద్ధ్య కార్మికులు నర్సుల వెంకటేష్, కరీం , శాలిమియా, బాల కొండన్న, కాశన్న, తారకు గార్లను సర్పంచ్ గారు ఘనంగా సత్కరించారు. గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గ్రామ సర్పంచ్ ముంత రాంచందర్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు.

కార్మికుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వారికి సబ్బులు, షాంపూలు, సర్ఫ్ ప్యాకెట్లు మరియు డెటాల్,కొబ్బరి నూనెలను సర్పంచ్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..గ్రామ ప్రగతిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమైనది. వారి శ్రమను గుర్తించి గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజు, ఉప సర్పంచ్ జయ రాములు, వార్డు సభ్యులు మంద మల్లేష్, నర్సుల కురుమూర్తి, నాగమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నీటి శుద్ధి కేంద్రానికి భూమి పూజ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్

**- అగ్రహారం తండాలో...**

చారకొండ,జూన్02(మనం న్యూస్): అగ్రహారంతండాలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బీఆర్ఎస్ నేత ఉప్పల వెంకటేష్ సహకారంతో ఏర్పాటు చేయనున్న నీటి శుద్ధి కేంద్రానికి సర్పంచ్ నేనావత్ లక్ష్మణ్ నాయక్ మంగళవారం భూమిపూజ చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ నేనావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ...తండావాసులకు స్వచ్ఛమైన శుద్ధి జలాలు త్రాగునీరు అందించడమే తన లక్ష్యమని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తండావాసులకు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉమరవినాయక్,మాజీ ఉపసర్పంచ్ రూప్ సింగ్ నాయక్,నాయకులు జుమ్లానాయక్,రాంలాల్,రాజునాయక్,సంతోష్,లక్ పతి,కుమార్,లాలునాయక్,ఘమ్ని,రఘు, శ్రీనునాయక్,రామల్,చందర్,గుబ్బా,దేవునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

**సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్**



కొత్తకోట, జూన్ 2 (మనం న్యూస్): పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు బాట సారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మున్సిపల్ అధికారులు, పాలకమండలి సభ్యులు వెంటనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

కొత్తకోటలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు

1 )తిరుపతి హోటల్ ముందు
2) మెడికల్ బాలస్వామి షాపు ముందు
3) గ్రంథాలయం ముందు
4 )మటన్ మార్కెట్ ముందు
5) ఎస్బిఐ బ్యాంకు ముందు
6 )మున్సిపల్ కార్యాలయం ముందు
7 )ఖదీర్ హోటల్ ముందు
8 )చార్మినార్ హోటల్ ముందు ఆయా ప్రాంతాల్లో

ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి ప్రమాదాలను అరికట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు గణేష్ మెడికల్ షాప్ ముందు భాగంలో రోడ్డుపై ,పోస్ట్ ఆఫీస్ ముందు భాగంలో కూరగాయలను విక్రయిస్తున్నారు ఇక్కడ కూడా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉంటుంది. ప్రమాదాలు కూడా జరుగుతాయి కాబట్టి వీరిని పాత గ్రామపంచాయతీ స్థలంలో ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా వ్యాపారస్తులకు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వడం ద్వారా వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ నిలుపుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోపక్క రోడ్డుకు దగ్గర వాహనాలు నిలుపుదల చేసేవారిపై ట్రాఫిక్ పోలీసులు వాహనాల ను ఫోటోలు తీసి ఫైన్ వేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, భారీ వాహనాలు ఒక్కసారి రావడం ద్వారా ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులను గట్టిగా నిలదీస్తూ మాకు పార్కింగ్ స్థలంఏర్పాటు చేయండి అని నిలదీస్తున్నారు. ప్రభుత్వ రోడ్డు స్థలాల్లో కొందరు అడ్డాలు ఏర్పాటు చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన మున్సిపల్ పాలక మండలి సభ్యులు, అధికారులు ఏమి పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. గత ప్రభుత్వ పాలకమండలి నాయకులు రోడ్డు వెడల్పు లో భాగంగా హైదరాబాద్ కర్నూలు వైపు సెంటర్ నుండి 40 ఫీట్లు వెడల్పు చేశారు. ఎక్కడైతే వెడల్పు జరిగిందో ఆ ప్రాంతం అంతా తిరిగి వ్యాపారాలు మొదలుపెట్టారు. పేరుకే నలభై ఫీట్లు తిరిగి చూస్తే ఎవరి ఇష్ట రాజ్యం వారిదిగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ స్థలాన్ని చూపించాలని.. ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రగతికి కేసీఆర్ కృషి చిరస్మరణీయం : పోకల మనోహర్**

అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోకల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన మాట్లాడుతూ, 14 ఏళ్ల ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధన అనంతరం పదేళ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన ఉద్యమ నేత కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో గతంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధిగమించి గృహాలు, పరిశ్రమలకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. దేశ చరిత్రలోనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన నాయకుడిగా కేసీఆర్ నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అమినోద్దీన్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు, మాజీ కౌన్సిలర్లు మను పటేల్, రమేష్ రావు, నాయకులు బెల్లి బాలరాజు, జిలకర సాంబశివయ్య, సుల్తాన్, సోషల్ మీడియా ఇన్చార్జి పిల్లి బాలరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**





అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 12వ సంవత్సరాన్ని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు పాతుకుల శ్రీశైలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు మరువలేనివని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ పరిరక్షణలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి హరిచంద్ర, బీసమల్ల ఆనంద్, బాలకృష్ణయ్య, కొంకి విజయ్, మందారి పర్వతాలు, పాతుకుల శ్యాంసుందర్, నార్మల విష్ణు, పెరుముల పరమేష్, అంతటి రామకృష్ణ, మహబూబ్ అలీ, మాజీ కౌన్సిలర్లు తగరం శ్రీను, రాఘవులు, పిల్లి వెంకటస్వామి, జర్నలిస్టులు రాములు, జంగయ్య, జేపీసీ శ్రీను, పాండు, పాతుకుల అశోక్, గట్టు శివ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనే నిజమైన నివాళి

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తా, పబ్లిక్ క్లబ్, అమరవీరుల స్థూపం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభల్లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజల స్వాభిమానానికి ప్రతీక అని, ఉద్యమ ఆశయాల సాధనే తెలంగాణ అమరవీరులకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనే నిజమైన నివాళి

**దమ్ముంటే బీజేపీ నాయకులు కేంద్రం నుంచి నిధులు తీసుకురండి...**
**పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నిరుద్యోగులను ముంచింది**
**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**



కల్వకుర్తి జూన్02(మనం న్యూస్): కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ బిజెపి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండిపడ్డారు.మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు 5 కోట్లు,వెల్దండ పాఠశాలకు 5 కోట్లు, మాడుగుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు 10 కోట్ల నిధులు,కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్లు ఆమనగల్ ప్రభుత్వ ఆసుపత్రికి 10 కోట్లు అభివృద్ధికి కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్,బిజెపి నేతలకు వాస్తవ అభివృద్ధి కనిపించడం లేదా అని ఆయన విమర్శించారు.అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నాగిళ్ళ వరకు సాగు నీళ్లు అందించానని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి దృష్టి పెట్టిందని కేవలం రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. దమ్ముంటే తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన, బీఆర్ఎస్ పదేళ్లపాటు యువతను మోసం చేసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే 70 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు ఇచ్చిన పూర్తి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్,లతో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచ్లు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం

**- ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**





అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు, అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేది ఏ ఒక్కరి వల్ల వచ్చినది కాదని, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, విద్యార్థుల త్యాగాలు, కవులు, కళాకారులు, ప్రజాసంఘాల నిరంతర కృషి ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు, కవులు, గాయకులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు అందరూ భుజం భుజం కలిపి పోరాడారని, వారి త్యాగాలు, తపన వల్లే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని అన్నారు. ఉద్యమకారులు ఎదుర్కొన్న ఇబ్బందులు, చేసిన త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరని చెప్పారు.

తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారుల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించే చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కవులు, గాయకులు, కళాకారులను గౌరవించి సత్కరించడంతో పాటు ఆర్థిక సహాయాన్ని కూడా ప్రకటించిందని పేర్కొన్నారు.

అచ్చంపేట నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం అత్యంత ఉధృతంగా సాగిందని, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుతో ఉద్యమానికి మరింత బలం చేకూరిందని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో అచ్చంపేట ప్రాంతంలోని నాయకులు, యువత, విద్యార్థులు విశేషంగా పాల్గొని తెలంగాణ సాధనకు తమ వంతు కృషి చేశారని కొనియాడారు.

భవిష్యత్తులో కూడా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు శ్రీను, కాశన్న యాదవ్, శ్రీనివాసులు , అడ్వకేట్ మస్తాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామనాథం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- చారకొండ మండలంలోని గ్రామాలలో...**

చారకొండ,జూన్02(మనం న్యూస్): చారకొండ మండలం లోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం తాసిల్దార్,ఎంపీడీవో,పోలీస్ స్టేషన్,పిఎసిఎస్,మహిళా సమాఖ్య,పి హెచ్ సి, వ్యవసాయ కార్యాలయాలతో పాటు,ప్రభుత్వ పాఠశాలలో,గ్రామాలలో ని పంచాయతీ కార్యాలయలలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటం ఫలితంగానే 2014 జూన్ 02న భారతదేశంలో 29వ,రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**



బాలానగర్ : జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బాలానగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

**చందాపూర్ జెడ్పీహెచ్ఎస్లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**

వనపర్తి , జూన్ 2 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా వనపర్తి మండలం చందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. బొజ్జిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

వారి అంకితభావం, పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు.

రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ చరిత్ర, రాష్ట్ర ఆవిర్భావ నేపథ్యం, ఉద్యమ విశిష్టతపై ప్రసంగాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో దేశభక్తి, తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే నినాదాలతో సందడి నెలకొంది. విద్యార్థులు జాతీయ గీతాలాపన చేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బాల నాగయ్య, విష్ణువర్ధన్, మంజుల పాల్గొని తెలంగాణ ఉద్యమ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.



# భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న నాట్య అకాడమీ





మహబూబ్నగర్ జూన్ 2 (మనం ప్రతినిధి): భారతీయ సాంప్రదాయ నృత్య కళలలో అగ్రగామిగా నిలిచిన భరతనాట్యం కళను యువతరానికి అందిస్తూ మహబూబ్నగర్ పట్టణంలో 'నాట్య అకాడమీ' విశేష సేవలు అందిస్తోంది. ప్రముఖ నాట్యాచారిణి మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ఈ అకాడమీ విజయవంతంగా కొనసాగుతోంది.

**కళపై మక్కువతో నాట్యరంగంలోకి..**

భరతనాట్యంలో డిప్లొమా పూర్తి చేసిన మౌనిక రెడ్డి చిన్ననాటి నుంచే నాట్య కళపై ప్రత్యేక ఆసక్తి పెంచుకుని, దానిని తన వృత్తిగా ఎంచుకున్నారు. ప్రస్తుతం మహబూబ్నగర్లో రెండు నాట్య కళాక్షేత్రాలను స్థాపించి విద్యార్థులకు శిక్షణా అందిస్తున్నారు. ఒక శాఖ మహబూబ్నగర్లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా ఉండగా, మరొకటి బూత్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలో కొనసాగుతోంది.

**ఘన విజయాలు – జాతీయ స్థాయి ప్రదర్శనలు**

మౌనిక రెడ్డి శిక్షణలో అనేక మంది విద్యార్థులు భరతనాట్యం నేర్చుకుని నేడు ప్రొఫెషనల్ డ్యాన్సర్లుగా స్థిరపడటం విశేషం. ఆమె ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు. అలాగే శ్రీశైలం, తిరుపతి, సింహాచలం, మధురై మీనాక్షి ఆలయం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, యాదగిరిగుట్ట వంటి ప్రముఖ దేవాలయాల్లో అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అదనంగా ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో జరిగిన అనేక కార్యక్రమాలలో పాల్గొని నాట్య ప్రదర్శనలు ఇచ్చారు.

**అందుకున్న అవార్డులు మరియు పురస్కారాలు:**

నాట్యరంగంలో ఆమె చేసిన సేవలకు గాను పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు. వాటిలో:

₹ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్
₹ ఇండియన్ వరల్ రికార్డ్
₹ వరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్
₹ సెలెక్షన్ ఆంధ్ర అవార్డు
₹ తెలంగాణ ఉత్తమ నారి అవార్డు
₹ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు
₹ తెలంగాణ ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ అవార్డు తదితర అనేక అవార్డులు ఉన్నాయి.

**పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ**

పేద విద్యార్థులకు ఉచితంగా నాట్య శిక్షణ అందించడం ఆమె ప్రత్యేకత. కొంతమంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, కళపై ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహిస్తూ వారికి ఉచిత శిక్షణ అందిస్తున్నారు. భారతీయ సాంప్రదాయ కళలను కాపాడుతూ యువతరానికి అందిస్తున్న మౌనిక రెడ్డి సేవలను పలువురు అభినందిస్తున్నారు.

**చదువుతో పాటు సంస్కృతి ముఖ్యం: మౌనిక రెడ్డి**

'భారతీయ సంస్కృతి అభివృద్ధి చెందాలంటే పిల్లలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలి. భరతనాట్యం, కూచిపూడి, కథాకళి వంటి నృత్య కళలు పిల్లల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచుతాయి' అని మౌనిక రెడ్డి పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. నాట్యం శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.



## తెలంగాణ అమరవీరులకు జీవితాంతం రుణపడి ఉంటా

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**
**-వివేకానంద చౌరస్తాలో అమరవీరుల స్థూపం ఆవిష్కరణ.**
**-ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘన సన్మానం చేసిన ఉద్యమ నేత లక్కాకుల సతీష్.**



వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన అమరవీరులతో పాటు ఉద్యమకారులకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వనపర్తికి చెందిన ఉద్యమ నేత లక్కాకుల సతీష్ నేతృత్వంలో వివేకానంద చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఆనాడు ఎన్నో అవమానాలు భరిస్తూ ఉద్యమకారులు తెలంగాణ ఆవిర్భావ ఏర్పాటుకు కృషి చేశారని వారి కృషి ఫలితంగానే రాష్ట్రం ఏర్పడి తామంతా ఎమ్మెల్యేలుగా ప్రజల ముందుకు వచ్చామన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. అమరవీరుల స్థూపం వారి త్యాగాలను గుర్తు చేస్తూ భావితరాలకు స్ఫూర్తినిచ్చే స్మారక చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్ ఎమ్మెల్యే మేఘారెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ఉప్పునుంతల, జూన్ ( మనం న్యూస్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపిడిఓ, ఎంఆర్ సి కార్యాలయం వద్ద ఎంపిడిఓ వరుణ్ తేజ, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పుట్ట మహేష్ గౌడ్, వైద్యశాలల వద్ద డాక్టర్ స్వప్న, డాక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద విండో చైర్మన్ మడ్డు నరేందర్ రెడ్డి , ఐకెపి కార్యాలయం వద్ద ఐకెపి ఎపిఎం బాలచందర్,జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రమేష్, మండల పంచాయతీ అధికారి వెంకటేష్,సంఘు సిఇఒ కొత్త రవీందర్ రావు, అన్ని శాఖల అధికారులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ రక్షణ చట్టం జీవో విడుదల

**-హర్షం వ్యక్తం చేసిన వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్.**

వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి): ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల రక్షణ చట్టం జీవో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విడుదల అయిందని వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో అయన మాట్లాడారు. ప్రభుత్వం న్యాయ వాదుల రక్షణ చట్టం గతంలో అసెంబ్లీలో తీర్మానం చేయగా జూన్ 2 న అట్టి చట్టానికి సంబందించిన జిఓ 41 ను అమలు లోకి తెచ్చిందని గుర్తు చేశారు. న్యాయ వాదుల రక్షణ చట్టం తేవడంతో అయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు తిరుపతయ్య గౌడ్, శశిభూషన్, షాకీర్ హుస్సేన్, వేంకటాద్రి, త్రినాథ్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, రఘువంశీ, కరుణాకర్, భరణి నాథ్, రాముడు, రాహుల్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లైఓవర్ పనుల్లో భద్రతా లోపం..!

**పైనుంచి పడి కార్మికుడికి తీవ్ర గాయాలు**
**కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

బాలానగర్, జూన్ 2 ( మనం న్యూస్):బాలానగర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేయడంతో ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అస్సాం రాష్ట్రానికి చెందిన రెహమాన్ (22) అనే కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తు ఫ్లైఓవర్ పై నుంచి కిందపడినట్లు సమాచారం. ఈ ఘటనలో అతడి చేయి విరగడంతో పాటు తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే సహచర కార్మికులు అతడిని శంషాబాద్లోని రెయిన్బో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో కార్మికులకు తగిన భద్రతా పరికరాలు కల్పించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ సంస్థ నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని వారు విమర్శించారు. రెండేళ్లుగా పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రతా ప్రమాణాల అమలుపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాద ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

**- కొత్తకోట పట్టణ చౌరస్తాలో జాతీయ జెండా పతాకావిష్కరణ... మున్సిపల్ చైర్ పర్సన్ పోతులపల్లి అరుణ శ్రీనివాస్**

కొత్తకోట, జూన్ 2 (మనం న్యూస్) కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహం ముందు జాతీయ జెండా హతకావిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర గేయంతో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం అనే గేయ నినాదంతో మొదలుపెట్టారు....

అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకుంటూ ...స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, గాంధీ విగ్రహాలకు పూలమాల అలంకరణ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని ,అదే విధంగా మునిసిపాలిటీలో రాష్ట్ర గీతం జాతీయగీతంతో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సైదయ్య , మదనపురం మార్కెట్ చైర్మన్ పి. ప్రశాంత్ , కౌన్సిలర్లు బోయజ్, పి రవీందర్ రెడ్డి , నబీ మాస్టర్ , మురళి యాదవ్ , తిరుపతయ్య , ముంత మంజుల రామకృష్ణ ,జే అఖిల సుభాష్ , పి గాయత్రి సత్యం సాగర్ ,భీమ చంద్రకాంత్ ,సంజీవుడు ,పి సుధా రామ్మోహన్ రెడ్డి , అజ్మత్ ఖాన్ సలీం , అయ్యన్న, పట్టణ ప్రముఖులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కొత్తకోట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,





పాత్రికేయులు- ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

# మహనీయుల పోరాటాల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**-అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి పోలీసు ఉద్యోగ పని చేయాలి.**
**-జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి.**

వనపర్తి జూన్ 2 (మనం ప్రతినిధి) ఎందరో మహనీయుల పోరాటాల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన సుదీర్ఘ ఉద్యమంలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రజల ఆకాంక్షలు మహనీయుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ పాత్ర అత్యంత కీలకమైందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కర్తవ్యం నిర్వహణలో ప్రతి పోలీసు అధికారి సిబ్బంది అంకిత భావంతో







పనిచేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా పథకాలు అందుకున్న పోలీసు సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, సాయుధ దళాల అదనపు ఎస్పి వీరారెడ్డి, డీఎస్పీ గిరిబాబు, డిసీఆర్బి డి.ఎస్.పి బాలాజీ నాయక్, ఏవో సునంద, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ సుగంధరత్నం, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, సిసిఎస్ సిఐ అశోక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొ్ట్రలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం...**
**సర్పంచ్- శాంపూరి శారద చెన్నయ్య.**

వెల్దండ జూన్ 02 (మనం న్యూస్) మండల పరిధిలోని కొ్ట్ర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులచే మరియు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ శాంపూరి శారద చెన్నయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి, పూలు సమర్పించి,కొబ్బరికాయ కొట్టి, అనంతరం సర్పంచ్ శాంపూరి శారద చెన్నయ్య, మువ్వన్నెల త్రివర్ణ పతాక జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ అమరవీరులను వారి




త్యాగాలను స్మరించుకుంటూ జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ భాస్కర్, ఉపసర్పంచ్ నారిమల్ల అన్నమ్మ, వార్డు మెంబర్లు షాంపూరి సత్యం, జెనిగల సాయి, ఎండి సిరాజ్, పొనుగోటి జ్యోతి కన్నారావు, కాంగ్రెస్ నాయకులు వసంతపు రాజు, సందీప్, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వంలో ఉద్యమకారుల పోరాట ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్...**

కల్వకుర్తి జూన్ 02(మనం న్యూస్): కెసిఆర్ నాయకత్వంలో విద్యార్థి,ఉద్యమకారుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిందని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం వద్ద వేసవి ఎండల దృష్టిలో పెట్టుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 78 రోజులపాటు ఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రంతో పాటు చలివేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఆర్య వైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన



అన్నదాన కార్యక్రమాన్ని మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు.అక్కడి నుండి కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీ మైనార్టీ కుటుంబానికి చెందిన సల్మాబేగం స్వంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి ఇంటి వద్దకు చేరుకుని ఇల్లు నిర్మాణం చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

కల్వకుర్తి నియోజకవర్గంలో అన్నదాతను ఆదుకోవాలని సమయానికి వడ్లను మొక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు వేయాలని కల్వకుర్తి తిరుపతి హైవే పైన వడ్లను ఎండపెట్టిన రైతుల వద్దకు వెళ్లి వారికి మద్దతుగా నిలవడం జరిగింది.అక్కడి నుండి మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన బిఆర్ఎస్ పార్టీ తర్నికల్ నాయకుడు సురేష్ గౌడ్ ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, కాటన్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు,మున్సిపాలిటీ కౌన్సిలర్ రామునాయక్,నాయకులు సుశీల,ఈశ్వరయ్య, మనోహర్ రెడ్డి,దారమోని గణేష్ ఆర్య వైశ్యులు శ్రీనివాసులు,ప్రసాద్,పూరి రమేష్,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ రాజీనామా



ఉప్పునుంతల, జూన్ 2( మనం న్యూస్) మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో చైర్మన్ గా పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎవరి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి చైర్మన్ గా పని చేసినంతవరకు సహకరించిన ముఖ్య కార్యనిర్వహణాధికారి నర్సింహులు, పాలకమండలి సభ్యులు, మండల ప్రజలు సహకరించడం జరిగిందని, అందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాజీనామా చేస్తున్నట్లు నరసింహారావు ప్రకటించారు.


# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**జూన్ 3 నుంచి 7 వరకు దరఖాస్తుల స్వీకరణ**



అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్):నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన షెడ్యూల్ తెగల (ఎస్టీ) నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. గిరిజన యువతకు నైపుణ్యాలు పెంపొందించి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రఖ్యాత వ్యవసాయ ఆర్థిక సంస్థ (ఏఎఫ్స్) ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో అచ్చంపేటలోని యువత శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడనుండగా, సైద్ధాంతిక బోధనతో పాటు క్షేత్రస్థాయి ప్రాజెక్టులు, ఉద్యోగ అవకాశాల కల్పనకు అవసరమైన మార్గదర్శకత్వం కూడా అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సౌందర్య సంరక్షణ మరియు ఆరోగ్య పరిరక్షణ, సమాచార సాంకేతికత, పర్యాటకం మరియు ఆతిథ్య సేవలు, దూరసంపర్క వినియోగదారుల సేవల నిర్వహణ తదితర రంగాల్లో శిక్షణ అందించనున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన అర్హులైన ఎస్టీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు సూచించారు. దరఖాస్తులను జూన్ 3 నుంచి జూన్ 7 వరకు నాగర్‌కర్నూల్



కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం గది నంబర్-ఎఫ్ 27లో స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు తదితర అవసరమైన పత్రాలతో హాజరుకావాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. గిరిజన యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని అధికారులు కోరారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ సాధనలో ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం : ఏటీడీవో జి. నాగరాజు**

**- అమరవీరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి : వసతిగృహ సంక్షేమ అధికారి రాజేందర్**



అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేటలోని గిరిజన సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతిగృహం మరియు సహాయ గిరిజన అభివృద్ధి అధికారి (ఏటీడీవో) కార్యాలయంలో సోమవారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏటీడీవో జి. నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, విద్యార్థుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిందని అన్నారు. ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు చేసిన త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభించిందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో గిరిజనులకు అనేక అవకాశాలు కల్పించబడుతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం కళాశాల బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ ఉద్యమం మాత్రమే కాదని, ప్రజల ఆత్మగౌరవం కోసం సాగిన మహోద్యమమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, ఉద్యమకారుల సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. యువత తెలంగాణ చరిత్రను తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లాలయ్య, మునేందర్, సురేందర్, రాంజీ నాయక్, భరత్, రామ్లాల్, రాజేశ్వరితో పాటు వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# వెల్దండలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెల్దండ జూన్ 02 (మనం న్యూస్ ) మండల కేంద్రంలో వివిధ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కార్తీక్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ యుగంధర్ రెడ్డి, సీఐ రఘువీర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, లు త్రివర్ణ పతాక జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమరవీర త్యాగాలను వారి ఆశయాలు స్మరించుకుంటూ వారికి జోహార్లు తెలియజేస్తూ జై తెలంగాణ నినాదాలతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు అచ్చంపేటలో యువజన కాంగ్రెస్ మహాధర్నా

**యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ హాజరు**



అచ్చంపేట, జూన్ 2 (మనం న్యూస్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అచ్చంపేటలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం (జూన్ 3) 'చలో నల్లమల్ల గర్జన' పేరుతో మహాధర్నా నిర్వహించనున్నట్లు యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

నల్లమల్ల ముద్దుబిడ్డ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఉదయం 8.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగనుంది. అనంతరం అచ్చంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు క్యామ మల్లయ్య ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై యువజన కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ పరీక్షా పత్రాల లీకేజీలకు అవకాశం కల్పించడం, విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణమవడం వంటి అంశాలపై నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, జాతీయ కార్యదర్శులు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జీలు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జీలు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.

అచ్చంపేట మండలంలోని యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అచ్చంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రామ్ నాయక్ పిలుపునిచ్చారు.




# ఇసుక రవాణాపై గ్రామస్తుల ఆందోళన

**ఇసుక టిప్పర్లను పోలీస్ స్టేషన్ లో అప్పగించిన గ్రామస్తులు**

ఉప్పునుంతల, జూన్ 2 (మనం న్యూస్): మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామానికి సమీపంలోని దుందుభి వాగు నుంచి జరుగుతున్న ఇసుక రవాణాపై గ్రామస్తులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ పానుగంటి శంకర్‌తో పాటు గ్రామస్తులు ఇసుక రవాణా చేస్తున్న కొన్ని టిప్పర్లను నిలిపివేసి, సంబంధిత విషయాన్ని స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

గ్రామస్తుల కథనం ప్రకారం, వాగు నుంచి ఇసుక తరలింపు జరుగుతున్న విధానంపై తమకు కొన్ని సందేహాలు ఉన్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పూర్తిగా పాటించబడుతున్నాయో లేదో పరిశీలించాలని కోరుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలు పెరగడం వల్ల గ్రామ ప్రజలకు కొంత అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు.

భారీ వాహనాల సంచారం కారణంగా గ్రామ రహదారుల పరిస్థితిపై కూడా ప్రభావం పడుతున్నట్లు కొందరు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. అలాగే భవిష్యత్తులో వాగు పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఇసుక రవాణా జరగాలని సూచించారు.అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఇసుక సరఫరా జరగడం ఎంత ముఖ్యమో, సహజ వనరుల సంరక్షణ కూడా అంతే అవసరమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పరిస్థితిని పరిశీలించి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పోలీసులు విషయాన్ని నమోదు చేసుకుని సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు తెలిసింది. గ్రామ ప్రజలు, అధికారులు, సంబంధిత వర్గాల సమన్వయంతో సమస్యకు సానుకూల పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కల్వకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం...

**ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం... మరో యువకుడికి తీవ్ర గాయాలు...**





కల్వకుర్తి జూన్ 02(మనం న్యూస్): కల్వకుర్తి మండల పరిధిలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.మరో యువకుడికి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు.వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్ఐ కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వంగూర్ మండల కేంద్రానికి చెందిన బండపల్లి బాలరాజ్,( 26) బండపల్లి ప్రవీణ్ (27),బండపల్లి రాజు,లు సోమవారం రాత్రి వంగూరు నుండి టీఎస్ 31టి ఏ 4081 షిఫ్టు డిజైర్ కారులో కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో తమ బంధువులను విడిచిపెట్టి వెళ్తున్న క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారును గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అదుపుతప్పి చెట్టును ఢీకొందని తెలిపారు. ఈ ప్రమాదంలో బండపల్లి ప్రవీణ్,బండపల్లి బాలరాజు, అక్కడికక్కడే దుర్మరణం చెందారని మరో యువకుడు బండపల్లి రాజుకు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు.అటుగా వెళ్తున్న వారు గమనించి సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తీవ్రంగా గాయపడిన రాజును మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించామని మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

# రేవల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ జడ్పీటీసీ బీమయ్య**



రేవల్లి, జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రేవల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బీమయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివరాం రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. జై తెలంగాణ నినాదాల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

రేవల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ జడ్పీటీసీ బీమయ్య. పాల్గొన్న శివరాం రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, కార్యకర్తలు.

# ప్రత్యేక తెలంగాణ కోసం దీక్షలు ఉపవాసాలు ఉన్నది ఒకరైతే, ఉపాధి పొందుతున్నది మరొకరూ...



ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్షలు ఉపవాసాలు కట్టవరంగా ఉంటూ ధర్నాలు చేసి ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు తీసుకున్నది ఒకరైతే, అట్టి ఫలితాలను లబ్ధి పొందింది మరొకరని తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమాలు చేసిన నాయకుడు సంభు వెంకటరమణ అన్నారు. ఆనాడు తెలంగాణ ఆంధ్ర ఒకటిగా ఉండేవని, నిజమైన పోరాటం చేస్తుండడం పట్ల తెలంగాణ ఇవ్వడం సరైన నిర్ణయంగా భావించి ఆనాడు సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని తృణప్రాయంగా ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటిది ఉద్యమ సమయంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నోళ్ల వారిది సాగకుండా, తెలంగాణ వ్యతిరేకులకు అన్ని స్వలాభాలు చేకూరుతున్నాయని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత పది సంవత్సరాలు వేలిన ప్రభుత్వం తెలంగాణను మరింత దరిద్రంగా మార్చారని విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మన్ననూరు గ్రామంలోని గిరిజన కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆవిష్కరణకు వచ్చిన చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# లక్ష్మీదేవిపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ బంగారయ్య – అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**

ఉమ్మడి గోపాలపేట , జూన్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోపాల్పేట మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బంగారయ్య మాట్లాడుతూ, అనేక మంది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రగతికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తెలంగాణ సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జై తెలంగాణ నినాదాల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.





# అమరుల త్యాగాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది...

**తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీవాస్ రెడ్డి... కల్వకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఘన నివాళి...**

కల్వకుర్తి జూన్02(మనం న్యూస్): ఎందరో అమరుల ప్రాణ త్యాగాలతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు,ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎందరో మహానుభావులు విద్యార్థులు ప్రాణా త్యాగాలు చేస్తే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ వైస్ చైర్మన్ షాహేద్,మున్సిపాలిటీ కౌన్సిలర్ రామునాయక్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బాలయ్య, సింగం విజయ్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, నాయకులు బొల్లె ఈశ్వరయ్య,శేఖర్,అబ్దుల్ ఖాదర్,సాదిక్,ముత్యాల నరేష్,వట్టెపు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యురాలుగా ఎన్నికైన శంభు శోభను సన్మానిస్తున్న సర్పంచ్ మంజుల రాజారాం

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారం గా పిలువబడుతున్న ఉమామహేశ్వర దేవస్థానంకు మన్ననూరు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభకు మళ్ళీ రెండవసారి ఉమామహేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మన్ననూరు గ్రామ సర్పంచ్ మంజుల రాజారాం నాయక్ అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రహీం, ఉప సర్పంచ్ రమణ గౌడ్, సత్యనారాయణ, రెహమాన్ లు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న రవి గాయకుడు మాడుగుల నరసింహను తెలంగాణ పోరాటంలో పాల్గొన్న జాకీర్ లను సన్మానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముందుగా జాతీయ జెండాలు ఎగరవేసిన అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించారు.



# చందాపూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 02 (మనం బ్యూరో): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకోవడం ఈ వేదిక ఒకటన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామంటే అది యావత్ తెలంగాణ ప్రజల కృషి ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించబడును జరిగింది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వెల్దండ జూన్ 02 (మనం న్యూస్ )మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పురస్కరించికొని మంగళవారం గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ జెండా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, ఉప సర్పంచి ఎర్ర శ్రీను, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, దేవేందర్, జంగిలి ఆనంద్, గుద్దటి కిష్టల్, గోసుల కొండయ్య,మసిగుండ్ల వెంకటేష్,మారేపల్లి మంజుల శ్రీను, శిరుశనగండ్ల శేఖర్, రేవల్లి మానస రాజు, రవీందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మట్ట భరత్, కాంగ్రెస్ నాయకులు ,కొయ్యల పుల్లయ్య,రేవల్లి రాజు, తుంగ శ్రీను,మట్ట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

